www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 54 | సోమవారం | 16, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183




## ప్రముఖ తబలా ప్లేయర్

# జాకీర్ హుస్సేన్ ఇక లేరు

- అమెరికాలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన తబలా విద్వాంసుడు
- భారత శాస్త్రీయ సంగీతంలో తనదైన ముద్ర
- ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు కైవసం

**న్యూఢిల్లీ:** ప్రపంచ ప్రఖ్యాత తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73)కన్నుమూశారు. హృద్రోగ సంబంధ సమస్యలతో రెండు వారాలుగా ఆయన అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చగా మరణించారని ఆయన స్నేహితుడు, ఫ్లూటిస్ట్ రాకేశ్ చౌరాసియా తెలిపారు. మరణించే సమయంలో హుస్సేన్ పెద్ద కుమారుడు, తబలా కళాకారుడు అల్లా రఖా తండ్రి వద్దే ఉన్నారు.

మిగతా 2లో..

## గ్రామగ్రామాన ఉద్యమ

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం

- ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్సీ కవిత భూమిపూజ
- ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- సారంగాపూర్ కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ కవిత
- పెంచిన డైట్ చార్జీలను కస్తూర్బా పాఠశాలలకూ అమలు చేయాలని డిమాండ్



**జగిత్యాల,(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూనుకున్నారు. ఆదివారం నాడు భారీ ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి భూమి పూజ నిర్వహించారు.

ఆదివారం ఎమ్మెల్సీ కవిత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత

మిగతా 2లో..

## కొత్త దళపతి..

# బీసీ నేత!

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం అప్పుడే.. రాష్ట్ర నేతల్లో ఉత్కంఠ
- మరోసారి నేతల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తి
- బీసీ నేత, ఎంపీగా ఉన్న వ్యక్తికే అవకాశం!



**హైదరాబాద్, డిసెంబర్ 15, (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరన్న దానిపై పార్టీ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది. పార్టీ జాతీయ నాయకత్వం.. సంక్రాంతి కల్లా రాష్ట్రానికి అధ్యక్షుడిని నియమించనున్నట్లు తెలుస్తోంది. అయితే అంతర్గత చర్చల్లో రోజుకో సీనియర్ నేత పేరు తెరపైకి వస్తున్నా.. ఎంపీగా ఉన్న బీసీ నేతకు ఎక్కువ అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ సమీకరణాలు మారితే మాత్రం అనూహ్యంగా కొత్త నేతకూ అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. కానీ, తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం మదిలో ఏముందో రాష్ట్రంలోని కీలక నేతలకు సైతం అంతు చిక్కడంలేదు. అధికార పీఠమే అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అనుసరించే వ్యూహంలో వేసే ఎత్తుగడలు మాత్రం అనూహ్యంగా ఉండబోతున్నాయని బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. "పార్టీలో కొంతమంది సీనియర్ నేతల మధ్య అంతర్గత విభేదాలున్న మాట వాస్తవం. రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నాలుగు స్తంభాలాటగా మారాయన్న విషయం అధినాయకత్వం దృష్టికి కూడా వెళ్లిం ది. మేం అధికారంలోకి రావాలంటే ముందు పార్టీలో సమన్వయం అవసరం. పార్టీ కొత్త అధ్యక్షుడికి ఈ సమర్థత కీలకం. ఇదే అంశాన్ని మా అధినాయకత్వానికి నివేదించాం" అని కీలక నేత ఒకరు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అన్ని సవాళ్లను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నేతకే పట్టం కట్టబోతోందని చెప్పారు. కాగా, పోరాట పటిమ, సమన్వయం చేసుకునే సమర్థతతోపాటు వయసును కూడా ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఎక్కువగా ఉందని మరో ముఖ్యనేత పేర్కొన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పలువురు

మిగతా 2లో..

# కమ్మేసిన పొగ మంచు

- కనిష్ట స్థాయికి పడిపోయిన ఉష్ణోగ్రతలు
- పెరిగిన చలి గాలుల తీవ్రత
- రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం



**హైదరాబాద్, డిసెంబర్ 15, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం చలి ధాటికి గజ గజా వణుకుతోంది. ప్రజలు చలి తీవ్రతకు అల్లాడిపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో చలి పెరిగింది. ఓ వైపు పొగ మంచు కమ్మేస్తుండగా ఉష్ణోగ్రతలు కూడా పడిపోతుండడంతో పగలు, రాత్రీ అనే తేడా లేకుండా ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత గ్రామాల ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. దీనికి తోడుగా మంచు కూడా పడుతుండడంతో ఉదయం 9 గంటల వరకు ప్రజలు బయటకు రాలేకపోతున్నారు.

ఇటీవల వరుసగా ఏర్పడిన అల్పపీడనాల ప్రభావం పూర్తిగా తగ్గిపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ఉదయం 9 గంటలైనా ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే వణుకుతున్నారు. ముఖ్యంగా తెలంగాణలోని అటవీ ప్రాంతాలు ఉన్న జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోయాయి. దీంతో హైదరాబాద్ నగరం సహా పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలు చలి నుంచి కాపాడుకునేందుకు స్వెట్టర్లు, మంకీ క్యాప్‌లతో తిరుగుతున్నారు. వాతావరణ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఆదిలాబాద్‌లో 6.2 డిగ్రీలు, నిర్మల్ 8.5 డిగ్రీలు, మెదక్ 10.8 డిగ్రీలు, నిజామాబాద్ 13.8

మిగతా 2లో..



హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నేడు మహా కుంభ మేళ సంబంధించిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళకు రావాలని రాష్ట్ర కార్యాలయానికి పంపించిన ఆహ్వానాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి అందించిన చిత్రం. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భారత దేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి.

# ఇంకా వెంటిలేటర్‌పైనే అర్జున్ బాధితుడు శ్రీతేజ్

- పుష్ప-2' తొక్కిసలాట ఘటన
- బాలుడి హెల్త్ బులిటెన్ విడుదల



**హైదరాబాద్, డిసెంబర్ 15, (వార్త వేదిక సూర్య):** 'పుష్ప-2' ప్రీమియర్ సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో గాయపడిన బాలుడు శ్రీతేజ్‌కు పీఐసీయూలో చికిత్స కొనసాగుతోందని వైద్యులు తెలిపారు. ఇంకా వెంటిలేటర్‌పైనే చికిత్స అందిస్తున్నట్లు బులిటెన్ విడుదల చేశారు. అప్పుడప్పుడు జ్వరం వస్తోందని, బాలుడు ఇంకా స్పృహలోకి రాలేదని పేర్కొన్నారు. ఇదే ఘటనలో శ్రీతేజ్ తల్లి రేవతి చనిపోయిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసులో హీరో అల్లు అర్జున్ అరెస్టై బెయిల్‌పై విడుదలయ్యారు.

## అప్పులపై బీఆర్ఎస్ నాయకులు

# చర్చకు సిద్ధమా?

- రాష్ట్ర అప్పులపై బిఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఫైర్
- పదేళ్ల కాలంలో 7,11,911 కోట్లు అప్పులు చేసిన గత బిఆర్ఎస్ సర్కార్
- ఈనెల 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు చెల్లిస్తాం
- సంక్రాంతి పండుగకు రైతు భరోసా డబ్బులు రైతులకు ఇస్తాం
- రైతులకు, వ్యవసాయానికి ఏడాదిలో రూ.50,953 కోట్లు ఖర్చు పెట్టిన ప్రజా ప్రభుత్వం
- సన్న వడ్ల బోనస్ ద్వారా ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపాయలు అదనంగా రైతులకు లబ్ధి
- రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి కొత్తగా నాలుగు విమానాశ్రయాలు ఏర్పాటు
- ఖమ్మం మీడియా సమావేశంలో వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం,డిసెంబర్ 15, (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ఆర్థిక, అప్పుల పరిస్థితిపై ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫైర్ అయ్యారు. ఆదివారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత 10 సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7,11,911 కోట్ల రూపాయల అప్పులకు సంబంధించి తమ దగ్గర పక్కా లెక్కలు ఉన్నాయని తెలిపారు. నేడు తాము అప్పులు చేసినట్లుగా ఆ పార్టీ ప్రచారం చేయడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ తినడానికి అప్పులు చేస్తే.. వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసిందని క్లారిటీ ఇచ్చారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.54, 118 కోట్లు అప్పులు చేయగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు మొత్తం 66,782 కోట్ల రూపాయలు బ్యాంకులకు కట్టామన్నారు. అసెంబ్లీ లో ఎవరు ఎన్ని అప్పులు చేశారో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నాటికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా

మిగతా 2లో..






## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామీ మహా పడిపూజ

**తుర్కపల్లి, (వార్తావేదిక సూర్య):**
తుర్కపల్లి మండలంలోని వెంకట పూర్ గ్రామ పరిధిలో గల జీఅర్ఎస్ కన్వెన్షన్ హాలులో ఆదివారం శ్రీ హరిహరసూతుడు అయ్యప్ప స్వామి వారి మహాపడి పూజ కార్యక్రమం జీ అర్ ఎస్ కన్వెన్షన్ హాలు అధినేత జీ రమేష్ చేతుల మీదుగా పత్తిపాటి రామారావు గురుస్వామి ఆధ్వర్యంలో మాహాపడి పూజను ఘనంగా నిర్వహించారు ముందుగా గణపతి పూజ,సుబ్రమణ్య స్వామి పూజ,అయ్యప్ప స్వామి ఆదంగా పూజ,అష్టోత్తరం నిర్వహించి పంచామృతాలతో అభిషేకించి,పూలతో అలంకరించి పూజలు నిర్వహించి పడిని వెలిగించారు భజనలు చేస్తూ భక్తితో శ్రీ అయ్యప్ప స్వామిని వేడుకున్నారు అనంతరం అన్నప్రసాద వితరణ,తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ మాహపడి పూజలో గురుస్వాములు పత్తిపాటి హనుమంత రావు,తిప్పారం నగేష్, తిప్పారం బహ్మాచారి,పుట్ట ఆంజనేయులు,కట్కురి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు,పల్లే నరేష్, శాగర్ల పరమేష్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్,లింగాల నరసింహ, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, గంగరబోయిన కార్తిక్,కశిర బోయిన బాలకృష్ణ,గిద్దే కరుణాకర్, జిట్టా బాలకిషన్,గిద్దె సుధాకర్,దానబోయిన బొందయ్య,గుంటి బాల మల్లేష్,కొడారి రామస్వామి, పోతరాజు కృష్ణ,కొండం మణికంఠ,గొప్ప సంతోష్ రెడ్డి అయ్యప్ప భక్తులు వెంకటాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష

**- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్**

యాదాద్రి భువనగిరి బ్యూరో డిసెంబర్ 15 వార్తా వేదిక సూర్య
ధర్మ సమాజ్ పార్టీ మరియు విద్య,వైద్యం,ఉపాధి సాధన జే ఏ సి ఆధ్వర్యంలో ఈ నెల 17న రెండవ విడత రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నామని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు పునుకుంటామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ ప్రకటించారు. ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రహదారి బంగ్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని జిల్లా




కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రిప్రసెంటేషన్ ఇచ్చినప్పటికీ, ధర్నా, రిలే నిరాహారదీక్షలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రా ప్రభుత్వం స్పందించి వెంటనే నిరుపేదలైన బిసి,ఎస్సి,ఎస్టీలకు నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, నిరుద్యోగ్నుకు ఉపాధి, అర్హులైన వారికి సాగునీటి వసతి గల ఎకరం భూమి, అర్హులైన వరికి 200 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అశోక్ యాదవ్, శ్రీను యాదవ్, శ్రీకాంత్ మహారాజ్, శాంతి కుమార్, రవి మహారాజ్, నరేందర్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు

## కమ్మేసిన పొగ మంచు

(మొదటి పేజీ తరువాయి)
డిగ్రీలు, హైదరాబాద్ 17.3 డిగ్రీలు, భద్రాచలం 18.5 డిగ్రీలు, ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలో 6.7 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 9.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా రాష్ట్రంలో గరిష్ఠంగా మహబూబ్ నగర్ జిల్లాల్లో 18.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. రోజు రోజుకీ రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోతుంది. రాష్ట్రంలో నాలుగు రోజులుగా మళ్లీ కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.దీంతో ఉదయాన్నే లేవాలంటే ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.

చలికాలం ఆరంభంలోనే ఈ స్థాయిలో తీవ్రత ఉంటే ఇంకా జనవరి నెల, ఫిబ్రవరి వరకు చలితో ఎలా గడపాలని జనం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నగర శివార్లలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతు న్నాయి. తెల్లవారు జామున నడకకు, వ్యాయామానికి వెళ్లే వారికి, పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, మునిసిపల్ కార్మికులు చలిగాలులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనులు, అవసరాల రీత్యా తెల్లవారుజామున ద్విచక్ర వాహనాలపై తిరిగే వారి అవస్థలు వర్ణనాతీతం. మరో వైపు చలి తీవ్రతను తట్టుకునే దుస్తులను ధరించేందుకు జనం ఆసక్తి చూపడం వల్ల మార్కెట్లలో స్వెటర్లు, జర్కిన్లు, మంకీ క్యాప్లు, దుప్పట్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సంక్రాంతి, శివరాత్రి పండుగలు వెళ్లే వరకు చలి తీవ్రత కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు.




## గ్రామగ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం

(మొదటి పేజీ తరువాయి)
మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్ లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని, ధైర్యాన్ని నింపిందని తెలియజేశారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని అన్నారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని చెప్పారు.

**సారంగాపూర్ కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ కవిత**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ లోని కస్తూర్బా పాఠశాలను ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. అక్కడ విద్యార్థినులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందితో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడతూ... కస్తూర్బా పాఠశాలలకు కూడా పెంచిన డైట్ చార్జీలను ప్రభుత్వం వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, పెద్ద సంఖ్యలో విద్యార్థులున్నారని, కాబట్టి ఈ పాఠశాలలకు కూడా పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా విద్యార్థినులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంపై రాజీ పడవద్దని ప్రభుత్వానికి సూచించారు.

సర్వ శిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేసి టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో అది ప్రారంభమవుతుందని చెప్పారు. కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

మరోవైపు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.... సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్‌తో, బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ వచ్చి జగి త్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్‌ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపి రెడ్డి , దావా సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రులు గురుకులాల్లో నిద్ర చేయాలి

- **కేటీఆర్ గురుకుల బాటకు పిలుపు ఇవ్వడం వల్లనే మంత్రులు హాస్టల్స్ బాట**
- **సంక్షేమ హాస్టళ్ల స్థితి గతుల పై నేటి రేవంత్ పాలనలో ఉన్న స్థితిగతులపై అమరవీరుల స్థూపం దగ్గరికి సీఎం రేవంత్ నాతో బహిరంగ చర్చకు రావాలి**
- **రేవంత్ రెడ్డి వారంలో ఒక రోజు హాస్టల్స్‌లో నిద్ర చేయాలి**
- **బీఆర్ఎస్ నేతలు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్, ఎర్రోళ్ల శ్రీనివాస్ ,గెల్లు శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి**



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**
తెలంగాణలో ప్రభుత్వ,గురుకుల పాఠశాలల్లో 53 మంది విద్యార్థులు మరణించారు. బిఆర్ ఎస్వీ నేతృత్వంలో గురుకుల బాట కార్యక్రమం చేపట్టాము. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నాము. గురుకుల బాట కార్యక్రమం రిపోర్ట్ ను కేసీఆర్ కు అందించాము.

బిఆర్ఎస్ఎల్పి మీటింగ్‌లో గురుకుల పాఠశాలల్లో సమస్యలపై చర్చ జరిగింది. గురుకుల బాటకు వెళ్తే మాపైన కేసులు పెట్టారు. పాఠశాలలకు మేము వెళ్లకుండా బోర్డులు పెట్టించారు. మేము కేసీఆర్ కు రిపోర్ట్ ఇచ్చాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టింది. పిల్లలు చనిపోతే కదలని ప్రభుత్వం నిన్న హడావిడి చేసింది. పిల్లలతో కలిసి హడావుడి చేశారు. పిల్లలతో నిన్న కాంగ్రెస్ మంత్రులు పిక్నిక్ పెట్టారు. పిల్లలను చూసేందుకు కేవలం తల్లులను మాత్రమే అనుమతించాలని ప్రభుత్వం ప్రిన్సిపల్స్ కు మెసేజ్ పంపింది. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను నిన్నటి ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానించలేదు.

తన నియోజకవర్గంలో కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యేను ఎందుకు ఆహ్వానించలేదు? బిఆర్ఎస్ ప్రభుత్వంలో డైట్ ఛార్జీలను 1500 రూపాయలు పెంచాము. బిఆర్ఎస్ హయాంలోనే పిల్లలకు సన్నబియ్యం, మటన్ తో అన్నం పెట్టాము. బిఆర్ఎస్ హయాంలో ఉన్న మెనూకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే మెనూకు ఏం తేడా లేదు. 2023లో డైట్ చార్జీలు పెంచడానికి సబ్ కమిటీ వేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తారని నిన్న రేవంత్ రెడ్డి హడావిడి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలను కాపీ పేస్ట్ చేస్తున్నారు. కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లి అని రేవంత్ రెడ్డి అంటున్నారు. మహిళల కోసం కేసీఆర్ హయాంలో వచ్చిన సైనిక కాలేజీ మూతపడే పరిస్థితి వచ్చింది. కేటీఆర్ గురుకుల బాటకు పిలుపు ఇవ్వడం వల్లనే మంత్రులు హాస్టల్స్ బాట పట్టారు. కేసీఆర్ హాయంలో గురుకులాలు ,సంక్షేమ హాస్టళ్ల స్థితి గతులపై నేటి రేవంత్ పాలనలో ఉన్న స్థితిగతులపై అమర వీరుల స్థూపం దగ్గరికి సీఎం రేవంత్ నాతో బహిరంగ చర్చకు రావాలి. నిన్న చిలుకూరు లో రేవంత్ ముందు విద్యార్థులు కనబరిచిన ప్రతిభాపాటవాలు కేసీఆర్ హయం లో తీసుకున్న చర్యల ఫలితమే. రాష్ట్రంలో పిల్లల మరణమృదంగం మోగుతుంటే ప్రభు త్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్లు ఉంది. నిన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిక్నిక్ పెట్టుకుంది. విద్యార్థులు సమస్యలు చెప్పుకునే ప్రయత్నం చేస్తే వాళ్ళ నోర్లు మూయించారు. రేవంత్ రెడ్డి నయా దేశ్ ముఖ్ గా వ్యవహరిస్తున్నారు.

కేసీఆర్ ఆనవాళ్లు చేరిపివేయాలని కేసీఆర్ పెట్టిన గురుకుల స్కూళ్లను విధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయి. అసెంబ్లీ సమావేశాల్లో బి ఆర్ ఎస్ గురుకుల సమస్యలపై నిలదీస్తుంది. రేవంత్ రెడ్డికి బీసీ,ఎస్సి,ఎస్టీ వర్గాల పట్ల చిత్తశుద్ధి లేదు.

ఫ్యూడల్ మనస్తత్వంతో,కక్ష పూరితంగా రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు. కేటీఆర్ సూచన మేరకు బిఆర్ఎస్ నేతలు గురుకుల బాట చేపడితే మంత్రులు

మెనూ పేరుతో గురుకులాల బాట పట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో గురుకులాలపై చర్చ రాకుండా తూతూ మంత్రంగా గురుకులాలకు వెళ్లారు. వారంలో ఒక రోజు మంత్రులు గురుకులాల్లో నిద్ర చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి వారంలో ఒక రోజు హాస్టల్స్ లో నిద్ర చేయాలి.

**53 మంది విద్యార్థుల చావుకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వం: డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్**

గురుకుల బాటతో కాంగ్రెస్ ప్రభ్వుం మెడలు వంచాము. కేటీఆర్ సూచించిన విధంగా గురుకుల బాట చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చింది. నిన్న హాస్టల్స్ లో మంత్రులు షో చేశారు. 53 మంది విద్యార్థులు చనిపోతే,వందల మంది అస్వస్థతకు గురి అయితే మంత్రులు ఒక్క రోజు సమీక్ష చేయలేదు. 53 మంది విద్యార్థుల చావుకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్రంలో సంక్షేమ శాఖలకు మంత్రి లేరు. విద్యార్థుల మరణాలకు ఒక్క అధికారిపై చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల వద్దకు వెళ్లి కేసీఆర్,బిఆర్ఎస్ పార్టీని తిట్టారు. సంవత్సరంలో ఒక్క విద్యార్థికి రివార్డులుఇవ్వడం లేదు. అసెంబ్లీ సమావేశాల్లో కచ్చితంగా నిలదీస్తాము.

## అప్పులపై బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)
తీసుకున్న అప్పులు 72,658 కోట్లు రూపాయలు ఉండగా, 2024 నాటికి 3,89,673 కోట్ల రూపాయలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని వివరించారు.

కార్పొరేషన్ల పేరిట ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చి తీసుకున్న అప్పులు 2014 నాటికి 5,893 కోట్ల రూపాయలు ఉండగా, 2024 నాటికి 95,462 కోట్లు, ప్రభుత్వ గ్యారెంటీ లేకుండా వివిధ కార్పొరేషన్లు నేరుగా చేసిన అప్పులు 2014 నాటికి ఏమీ లేకపోగా, 2024 నాటికి 59,414 కోట్లు రూపాయలు అప్పు గత పాలకులు చేశారన్నారు.

ఇవే కాకుండా గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, హాస్పిటల్, ఉద్యోగుల జిపిఎఫ్, మిడ్ డే మీల్స్, ఫీజు రియంబర్స్మెంట్ తదితర వాటికి అప్పుగా పెట్టినవి 40,154 కోట్ల రూపాయలు ఉన్నాయని, వీటన్నిటిని కలిపితే మొత్తం రూ.7,11,911 కోట్ల అప్పుల భారాన్ని గత బిఆర్ఎస్ పాలకులు ప్రజలపై మోపి తగుదునమ్మ అంటూ కేటీఆర్, హరీష్ రావులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా రాష్ట్ర అప్పుల గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులకు బ్యాంకులకు 2014 నాటికి సంవత్సరానికి రూ.6400 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించగా, గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల అప్పులు మరియు వడ్డీలు కట్టడానికి 66,782 కోట్ల రూపాయలు చెల్లించే దుస్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకెళ్లి గాయి, గాయిగా అరవడం దేనికని నిలదీశారు. టిఆర్ఎస్ నాయకులకు గాలి మాటలు చెప్పడం, లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు బ్రమలు కల్పించి ప్రజలను మోసం చేయడం బాగా తెలుసని విమర్శించారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత బిఆర్ఎస్ పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసం అప్పుల గురించి శ్వేత పత్రం అసెంబ్లీలో విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు చెప్పామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేస్తున్నదని వివరించారు. భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఏడాదికి రెండు విడతల్లో 12 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని ఈనెల 28న అమలు చేయబోతున్నామన్నారు.

దేశ స్వాతంత్రం కోసం ఏర్పడిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు డిసెంబర్ 28న రాష్ట్రంలోని నిరుపేద కూలీల కుటుంబాలకు మొదటి విడతగా 6 వేల రూపాయలను ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా రైతు భరోసా చెల్లించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతుబంధు డబ్బులు ఇస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ కేవలం 15 రోజుల్లోనే వారి ఖాతాల్లో నేరుగా 21 వేల కోట్ల రూపాయలను జమ చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు.

రైతుల కోసం ప్రజా ప్రభుత్వం 50,953 కోట్లు ఖర్చు చేసింది. ప్రజాప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా 50,953 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని వివరించారు. రైతు భరోసా కు 7625 కోట్లు, రైతు రుణమాఫీకి 21 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా ప్రీమియం చెల్లింపుకు 1514 కోట్ల రూపాయలు, ఫర్ డ్రాప్ మోర్ క్రాప్ కొరకు 40 కోట్ల రూపాయలు రైతులకు విత్తనాల సరఫరా నిమిత్తం 36 కోట్ల రూపాయలు, వ్యవసాయ పంపుసెట్లకు ఇస్తున్న సబ్సిడీకి 11,270 కోట్ల రూపాయలు, వ్యవసాయానికి కావలసిన సాగునీరు (ఇరిగేషన్) పనుల కోసం 9,795 కోట్లు, మొత్తం 50, 953 కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిబద్ధత చాటుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.

అదేవిధంగా గత ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని పూర్తిగా విస్మరించగా ప్రజా ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు చెల్లించిందని వెల్లడించారు.బిఆర్ఎస్ కట్టామని చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మాణం చేసిన ప్రాజెక్టుల నుంచి పారిన నీళ్లతో పండిన ప్రతి గింజను ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లో రైతులకు చెల్లిస్తున్నామని చెప్పారు. సన్న ఓట్లకు క్వింటాకు 500 బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు.

సన్న వడ్లపై క్వింటాకు ఇస్తున్న 500 బోనస్ ద్వారా ప్రతి ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపాయలను అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. 1.20 లక్షల కోట్ల రూపాయలతో గొప్పగా, అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ నాయకులు చెప్పారని, కానీ కాళేశ్వరం తో సంబంధం లేకుండా ఈ ఏడాది వారి ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు.

**రాష్ట్రంలో నాలుగు కొత్త విమానాశ్రయాలు**

రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం రామగుండం ఆదిలాబాద్ వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ఫ్యూచర్ సిటీని నిర్మాణం చేస్తున్నామన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మోసిని ప్రక్షాళన చేసి పునర్జీవం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అందిస్తామన్నారు.

## కొత్త దళపతి.. బీసీ నేత!

(మొదటి పేజీ తరువాయి)
సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న పార్టీ అధిష్ఠానం.. తాజాగా మరోసారి కొంతమంది ముఖ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకుందని పార్టీవర్గాలు వెల్లడించాయి.

**ఓసీ నేతకూ చాన్స్!**

బీసీ సీనియర్ నేతలకు కీలక పదవులు కట్టబెడుతున్న జాతీయ నాయకత్వం.. రాష్ట్ర అధ్యక్ష పదవిని ఓసీలకు కట్టబెట్టే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కానీ, బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎంపీ.. బీసీ..అనే సంకేతాలు అధినాయకత్వం నుంచి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే వాస్తవమైతే.. ఈ కోటాలో ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ పేర్లు ప్రధానంగా చర్చకు రానున్నాయి. కాగా, తాను కూడా రేసులో ఉన్నట్లు అర్వింద్ రెండు రోజుల కిందట పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఒకవేళ ఓసీలకు పట్టం గట్టాల్సివస్తే.. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, లేదా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పేర్లు తెరపైకి రావచ్చని తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావుకు సారథ్య బాధ్యతలు కట్టబెట్టే అవకాశాలూ లేకపోలేదని పార్టీవర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, అధ్యక్ష నియామకం జాప్యమయ్యే అవకాశ ముందని, సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఆలస్యమవుతుండడమే ఇందుకు కారణమని చెబుతున్నాయి. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకా రం.. పోలింగ్ బూత్ నుంచి మండల, జిల్లా కమిటీల ఎన్నికలు ఈ నెల 25లోగా పూర్తికావాల్సి ఉంది. కానీ, సభ్యత్వ నమోదు ప్రక్రియే ఇంకా కొలిక్కి రాకపోవడంతో బూత్ కమిటీల ఎన్నికల్లో జాప్యం జరుగుతోంది. అవి పూర్తయితేనే మం డల, జిల్లా కమిటీల ఎన్నికలు జరుగుతాయి.. రాష్ట్రవ్యాప్తంగా 50శాతం జిల్లాల కమిటీలు ఏర్పాటయితేనే రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.

## ప్రముఖ తబలా ప్లేయర్ జాకీర్ హుస్సేన్ ఇక లేరు

(మొదటి పేజీ తరువాయి)
హుస్సేన్ మృతికి పలువురు సంగీతకారులు, నటులు, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. 1951లో ముంబైలో జన్మించిన జాకీర్ తండ్రి ఉస్తాద్ అల్లా రఖా ఖాన్ కూడా ప్రముఖ తబలా సంగీతకారుడే. భారత శాస్త్రీయ సంగీతంలో జాకీర్ తనదైన ముద్ర వేశారు. తండ్రి వద్దనే సంగీతాన్ని అభ్యసించి ఏడేండ్ల వయసులోనే ఆయన కచేరీలలో తబలా వాయించే వారు. ముంబైలో గ్రాడ్యుయేషన్, జాకీర్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టోరల్ డిగ్రీని పూర్తి చేశారు.

**ఎన్నో అవార్డులు.. రివార్డులు**

ఆరు దశాబ్దాల సంగీత ప్రస్థానంలో హుస్సేన్ ప్రతిష్టాత్మకమైన ఐదు గ్రామీ అవార్డులు గెల్చుకున్నారు. పలు భారత, అంతర్జాతీయ కళాకారులతో ఆయన ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రదర్శనలు ఇచ్చారు. జాకీర్ హుస్సేన్ 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు పొందారు. 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కు ఆహ్వానం పొందిన తొలి భారతీయ సంగీతకారుడు హుస్సేనే. ఆయన సేవలకు భారత ప్రభుత్వం1988లో పద్మశ్రీ, 2002లో పద్మ భూషణ్, 2023లో పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించింది.1999లో అమెరికా ఆయనకు నేషనల్ హెరిటేజ్ ఫెలోషిప్ ప్రదానం చేసినప్పుడు భారత శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ రాయబారిగా గుర్తింపు పొందారు. అతను 1973లో ఇంగ్లీష్ గిటారిస్ట్ జాన్ మెక్‌లాగ్లిన్, వయోలిన్ వాద్యకారుడు ఎల్ శంకర్, పెర్కెషన్ వాద్యకారుడు టీహెచ్ విక్కు వినాయక్‌రామ్‌తో కలిసి చేసిన సంగీత ప్రాజెక్టు సంగీత ప్రియులను కొత్త లోకంలోకి తీసుకువెళ్లింది. జాకీర్ హుస్సేన్ నటుడు కూడా. ఆయన శశికపూర్‌తో ఒక హాలీవుడ్‌తో పాటు పలు బాలీవుడ్ చిత్రాలలో నటించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ ఎస్‌బీఆర్ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్‌ఎఫ్‌సీ కాలనీ,మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన పలు అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి అభిషేకం,అలంకరణ,ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, సన్నిధానం స్వాములు భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- గండిపేట్, (వార్త వేదిక సూర్య) :

# హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ కమిటి చైర్మన్‌గా పొట్ట శంకర్ నియామకం

**గండిపేట్(వార్త వేదిక సూర్య):**
అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి అందజేస్తానని నూతన అధ్యక్షులు పొట్ట శంకర్ వెల్లడించారు. దేవాలయ కమిటి మాజీ చైర్మన్ అ్రమం అశోక్ అధ్యక్షతన ఆదివారం దేవాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకునారు. కమిటి చైర్మన్‌గా పొట్ట శంకర్, అధ్యక్షులుగా బర్ల జంగయ్య, కోశాధికారిగా పొతిగంటి మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ నల్ల పొచమ్మ దేవాలయ కమిటి చైర్మన్ పొట్ట శంకర్ మాట్లాడుతూ కొరిన కోరికలు తీర్చే నల్లపోచమ్మ దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారన్నారు. భక్తులకు





ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. రానున్న పండుగల సందర్భంగా ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకు కమిటి సభ్యులతో పాటు ప్రజల సహాయ సహకారాలు తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో అ్రమం ధశరథ్, జవాజ యాదగిరి, రెబ్బ సదానంద్, అ్రమంసతీష్ తదితరులు పాల్గొన్నారు.





# 16 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 16మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు, మందులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డా.విజయ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం, పిఏసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు అయిల్నేని సురేందర్రావు,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, పురిపాటి రాజిరెడ్డి, చంద్ర రెడ్డి, సత్తి రెడ్డి, కౌన్సిలర్ అల్లే గంగసాగర్ ,దాసరి ప్రవీణ్, ప్రభాత్ సింగ్ ఠాగూర్ ,కత్రోజ్ గిరి, కూతురు శేఖర్ ,చిట్ల మనోహర్, ఏనుగుల రాజు, నాయకులు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# నల్లగొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 15(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణన్న కి బిజెపి తరఫున రాజ్యసభ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు. గత 50 సంవత్సరాలుగా ఆర్ కృష్ణ అన్న ఈ దేశంలోనే ఓకే నినాదాన్ని ఓకే జెండాని పట్టుకొని ఉద్యమాన్ని చేస్తున్నటువంటి ఆర్ కృష్ణ అన్న వల్లనే బీసీలు డెవలప్మెంట్ కావడం జరిగిందని, రాజ్యాంగం బద్ధమైన హక్కులు కలగాలంటే బీసీలకు రాజకీయంగా చట్టసభల్లో రిజర్వేషన్లు రానంతవరకు మనం ఏమి సాధించలేమని పెద్దలు ఆర్ కృష్ణ అన్న ఎంతోమంది ప్రధాన మంత్రులని కలిసి మెమోరండాలు ఇవ్వడం జరిగిందని, చరిత్ర రాజకయంగా బీసీలకు న్యాయం జరుగుద్ది కాబట్టి ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు చేయాలని, మహిళా బిల్లులో కోట ప్రవేశపెట్టాలని అదేవిధంగా జనగణనలో కులగనణ ఏర్పాటు చేసి జనాభా తమశ ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని, గత 20, 25 సంవత్సరాలుగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద ఎన్నో ఉద్యమాల్ని నిర్వహిస్తున్నటువంటి ఆర్ కృష్ణ అన్నకు ఎన్డీఏ ప్రభుత్వం ఇవ్వడం సంతోషదాయకం వారి డిమాండ్లను కూడా నెరవేర్చాలని, నల్గొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి ఎన్డీఏ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం అన్నారు. ఈరోజు నలగొండ గడియారం సెంటర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాంబులు కాల్చి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు యాదవ్ ,జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ ,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బెస్తసంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు,విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, అధికార ప్రతినిధి పుట్ట వెంకన్నగౌడ్ ,వీరమల్లు నాగరాజుగౌడ్ ,షర్టుయాదగిరి వల్ల కీర్తి శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శి కుకుడాల ఏడుకొండలు, చంద్రయ్య, చిట్టిమల్ల దశరథ, సిరబోయిన వెంకన్న యాదవ్, తిరుపతయ్య గౌడ్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ ,జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు తుంగతుర్తి శంకరాచా,రి పగిళ్ల కృష్ణ కర్నాటి మచ్చ గిరి పి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండలో గ్రూప్-2 పరీక్ష సందర్భంగా హెల్ప్ డేస్క్ ఏర్పాటు




**నల్లగొండ టౌన్, డిసెంబర్ 15(వార్తా వేదిక సూర్య):**
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ లో గ్రూప్ 2 పరీక్ష సందర్భంగా హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాల ఫలితంగా జరుగుతున్న పరీక్షల సందర్భంగా నిరుద్యోగులకు సహాయకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సుదూర ప్రాంతాల నుంచి వెళ్లి వచ్చిన అభ్యర్థులతో పరీక్ష కేంద్రాలను తెలియజేసి సహకరించడం జరిగిందన్నారు.

సందర్భంగా గ్రూప్ టు పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నల్లగొండ పట్టణ నాయకులు కర్లపూడి రాము ,బండ మహేష్, బోగారి సుకుమార్, అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.






# హైదర్‌గూడ చౌరస్తాలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 76వ వర్ధంతి

**గండిపేట్(వార్త వేదిక సూర్య):**
సర్దార్ వల్లభాయ్ పటేల్ 76వ వర్ధంతి రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తాలో ఆదివారం ఘనంగా జరిగింది. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాబాద విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సర్ధార్ వల్లభాయ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మొంౖద కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొంౖద సంగీతగౌరీశంకర్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సుల్గె వెంకటేష్, నల్లింగ్ రమేష్, రాచూరి రాజశేఖర్, నల్లుట్ల జగన్, సుధాకర్‌రెడ్డి, కీర్తి, శ్రీనివాస్, మ్యాడం రాము, విఠల్, కైలా రవీందర్‌రెడ్డి, సులిగే మల్లేష్, అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్, గొరిగే రాజు పైల్వాన్, వరదరాజు, కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌చారి, బాలకృష్ణ, బర్ల మల్లారెడ్డి, కాడెం నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములను సన్మానించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలతో అందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి



అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ నుంచి నవంబర్ 6 వ తేదీ డివిజన్ నుంచి పాదయాత్రతో శబరిమలైకు బయలుదేరి 45 రోజులు పాదయాత్రతో చేరుకొని ఇరుముడి సమర్పించి దర్శనం చేసుకుని తిరిగి చేరుకున్న గురుస్వాములను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురుస్వాములందరినీ ఘనంగా సన్మానించారు.

పాదయాత్ర ముగించుకుని విచ్చేసిన గురుస్వాములు నర్సిరెడ్డి గురుస్వామి,రమేష్ రెడ్డి గురుస్వామి,కొండలు ముదిరాజ్ గురుస్వామి,సురేందర్ గురుస్వామి,కిషోర్ గురు స్వామి,వేణుగోపాల్ స్వామి,నాగరాజు స్వామిలను తోకల శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

# అయప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయన నివాసంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు ఆయన వెంట రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# డిసెంబర్ 16న చలో అసెంబ్లీ
# ముట్టడిని విజయవంతం చేయండి

**- పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్**




**మోటకొండూరు, డిసెంబర్ 15 (వార్తావేదిక సూర్య):** తెలంగాణ లోని అన్ని ప్రభుత్వ శాఖ లలో ఖాళీగా ఉన్న ఉద్యోగలను భర్తి చేయాలనీ డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16 వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర సహాయ కార్య దర్శి బేజాడి కుమార్ నిరుద్యోగులకి పిలుపునిచ్చారు.

ఆలేరు , మోటకొండూర్ పి వై ఎల్ ముఖ్య కార్యకర్తలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో నిరుద్యోగ సమస్య రోజు రోజు కు తీవ్రతరం అవుతున్నదని, నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగానే ఉన్నాయని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ నోటిఫికేషన్ ఇవ్వడం లేదని, గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం తన లెక్కలో వేసుకోవడం దారుణం అని అన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ పచ్చి బుటకం అని, ప్రభుత్వం ఖాళీ ఉద్యోగం పై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలనీ, ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ వలన బి సి ఎస్ సి ఎస్ టి మైనారిటీ నిరుద్యోగులు తీవ్రంగా నష్ట పోతున్నారని,ఇది బహుజన, దళిత, గిరిజన ప్రజలని మోసం చేయడమే అని, వెంటనే ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు.

రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్ దొరకడం వలన యువత మత్తుకి బానిసలుగా మారుతున్నారని వెంటనే డ్రగ్స్ ను అరికట్టాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16 వ తేదిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం కి నిరుద్యోగులు వేలాదిగా తరలి రావాలని నిరుద్యోగులకి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ కోశాధి కారి షకిలం వెంకటేష్, నాయకులు ఆకుల కృష్ణ, ఆర్ ఉదయ్ , అరుణ్ నరేష్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని
# తనిఖీ చేసిన కలెక్టర్ హనుమనంత రావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 15 (వార్తావేదిక సూర్య):** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రారంభం అయ్యాయి. భువనగిరి పట్టణంలోని ట్రైమ్స్, యూనిటీ, వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి సి సి కెమెరా లను, అభ్యర్థుల హాజరు శాతం, బయోమెట్రిక్ నునిశితంగా పరిశీలించారు . నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 6078 మంది అభ్యర్థులకు గాను, 2971మంది హాజరు కాగా, 3107 మంది గైర్హాజరు అయ్యారని అన్నారు.

మధ్యాహ్నం సెషన్ లో మొత్తం 6078 అభ్యర్థులకు గాను 2961 హాజరు కాగా, 3117 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు.

చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.





# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్
# హాస్టల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తావేదిక సూర్య):** భువనగిరి పట్టణంలోని హనుమాన్‌వాడ లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ లేపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతితో వెళ్లా లని అన్నారు. వంటగదిలో గల బియ్యం, పప్పులను, పాలు, పెరుగు, కూరగాయలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థు లకు వండిన భోజనాన్ని, వండుతున్న వంటలు,ఉడకపెట్టిన గుడ్లను పరిశీలించడం జరిగింది. రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మెనూ ప్రకారం వండాలన్నారు, విద్యార్థుల కు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

అనంతరం విద్యార్థులు చదువుతున్న క్లాస్ రూమ్‌కి వెళ్లి చదువుతున్న తీరును పరిశీలించారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం సబ్జెక్టుపై ప్రాబ్లమ్స్ ను బ్లాక్ బోర్డుపై వివరించారు.

అనంతరం రెసిడెన్షియల్ స్కూల్లో ఇంకా పూర్తి కాకుండా ఉన్న డార్మటరీ హాల్ ను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత అధికారులు నిధులు లేక పనులు ఆగిపోయాయని కలెక్టర్ కు వివరించగా వెంటనే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిని గారితో మాట్లాడి పరిస్థితులను వివరించడం జరిగింది. త్వరగా నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు .

ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనేయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**చౌటుప్పల్, డిసెంబర్ 15 (వార్తావేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణనను సూరపల్లి రవి - లక్ష్మి సాన్వి ఆర్యనాధన్ మరియు సామ యాదిరెడ్డి - వైష్ణవి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడతు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి

## జగద్గురువులు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు చూపిన బాటలో నడవాలి

పుట్టిన నేలపై శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు అది శంకరాచార్యులు జన్మించారు

.ఆదిశంకరాచార్యులు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలు చేసి ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చి ప్రజలందరూ ఒకటే ప్రజల మధ్యలో ఉన్న వ్యత్యాసాలను రూపుమాపటానికి ప్రయత్నం చేసినారు ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్ చింతల సాయిలు సుక్క సుదర్శన్ బోరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## రైతు సేవా దుకాణ సముదాయ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి, డిసెంబర్ 15 (వార్తావేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో 32లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన రైతు సేవా దుకాణ సముదాయ భవనాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.రైతులకు ఈ ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.రైతులకు అందుబాటులో ఉంటు త్వరితగతిన వ్యవసాయ రుణాలు ఇవ్వాలన్నారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు 54000కోట్ల లబ్ధి చేశామన్నారు.వ్యవసాయ రుణమాఫీ కి 22000కోట్లు,వచ్చే సీజన్ నుండి పంటలకు భీమా,రైతు భీమా అందిస్తామన్నారు.

## నేటి నుంచి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్
## జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 15 (వార్తావేదిక సూర్య):** సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ బాయ్స్ భువనగిరి నందు ఈ నెల 16 నుంచి మండల, పురపాలికల స్థాయిల్లో జరిగిన పోటీలలో గెలుపొందిన వారు ఈ పోటీల్లో పాల్గొంటారని ఇందుకు సంబంధించి




భువనగిరి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్, స్కూల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ హనుమంతు రావు పరిశీలించారు.

కబడ్డీ (ఉమెన్) వాలీబాల్ (బాలుర, బాస్కె ట్బాల్(మెన్), హ్యాండ్బాల్(బాలికలు). 17న కబడ్డీ(మెన్) వాలీబాల్(బాలికలు), బాస్కెట్బాల్(ఉమెన్), హ్యాండ్ బాల్ (బాలురు), బేస్బాల్, 18న ఫుట్ బాల్(మెన్, ఉమెన్) రెజ్లింగ్, సైక్లింగ్, క మండల స్థాయి వాలీబాల్, ఆర్చరీ, లాన్టెన్నీస్, చెస్, యోగా, నెట్ బాల్, 19న ఖోఖో(మెన్, ఉమెన్), అట్యా పాట్యా, రోయింగ్, షూటింగ్, స్క్వాష్, కనోయింగ్ అండ్ కాయాకింగ్, బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్, 20న పారాగేమ్స్- అథ్లె టిక్స్, స్టాండింగ్ వాలీబాల్, క్రికెట్, వీల్ చైర్ బాస్కెట్బాల్, సైక్లింగ్, 21న ఫైనల్ పోటీలు, క్రీడా ప్రాంగణన్ని ప్రత్యేకంగా వీక్షించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంనకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి ధనంజనేయులు,ఖో - ఖో అసోసియేషన్ కృష్ణమూర్తి , పి. డి. రమేష్ రెడ్డి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నరు.

## గోంగిడి మహేందర్ రెడ్డికి
## అయ్యప్ప ప్రసాదం అందజేసిన ఎగ్గిడి కృష్ణ

**మోటకొండూరు, (వార్తావేదిక సూర్య):** టెస్కాబ్ మాజీవైస్ చైర్మన్, నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి ఈ సంవత్సరం అయ్యప్ప దీక్ష చేసి శబరిమల అయ్యప్ప ను



దర్శనం చేసుకున్న మోటకొండూరు మండల బి అర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏగిడి కృష్ణ అయ్యప్ప ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆనంతుల జంగారెడ్డి, యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్, కాదూరి ఎలందర్, దరిపల్లి బాలకృష్ణ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకి
## ఆహ్వాన పత్రిక అందజేత

**రామన్నపేట, డిసెంబర్ 15 (వార్తావేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం లోని ఈనెల 18న బుధవారం రోజున శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్స వానికి ముఖ్య అతిథిగా రావాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కి ఆహ్వాన పత్రిక అందజేసినారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట తాజా మాజీ ఎంపీపీ పూస బాల మణి బాలనర్సింహ,ఆలయ గౌరవ అధ్యక్షులు రుద్రాల గోపాల్ గురు స్వామి,అధ్యక్షులు మళ్లం కృష్ణమూర్తి గురుస్వామి,మీర్యాల వెంకన్న గురుస్వామి, రుధ్రాల విక్కీ తదితరులు పాల్గొన్నారు.









## అమెరికాలో భారతమాత, ప్రధాని మోడీ చిత్రపటాన్ని ప్రదర్శించిన దోనూరు సోదరులు

**వార్తా వేదిక సూర్య / చౌటుప్పల్:**
చౌటుప్పల్ డివిజన్ లోని సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి ద్వితీయ కుమారుడు దోనూరు లోహిత్ అర్జున్ రెడ్డి అమెరికాలోని సదరన్ ఆర్కాన్సస్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో తన మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పట్టా తీసుకునే క్రమంలో భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో పాటు, నా దేశం, నా ప్రధాని, నాకు గర్వ కారణం అంటూ భారతమాత, మోదీ ఉన్న చిత్ర పటాన్ని అక్కడ ప్రొఫెసర్లు, సహచార విద్యార్థుల ముందు ప్రదర్శించాడు. అనంతరం తన సోదరుడు దోనూరు రిషికేశవ్ దీన్ దయాల్ రెడ్డి తో కలిసి యూనివర్సిటీ బయట మరోసారి భారతమాత, ప్రధాని మోడీ ఉన్న చిత్రపటాన్ని ప్రదర్శించారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్

**చౌటుప్పల్, డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో చౌటుప్పల్ మండలం నుండి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని తన క్యాంప్ కార్యాలయం వద్ద కలిసి రాలవాటు



సన్మానం చేశారు. ఎన్నికలకు సహకరించినందుకు గాని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన వారిలో శ్రీకాంత్ గౌడ్ తో పాటు నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు శేఖర్ గౌడ్, మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు దొడ్డి శివ శంకర్, చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులు చౌట లింగ స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు యాదవ్, కార్యదర్శి చింతల శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పని చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకంగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడెం అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్ మరియు బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు భాతరాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుద్రసేన యూత్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

**చౌటుప్పల్, డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుద్రసేన యూత్ అసోసియేషన్ లోగో కు ఆదివారం స్థానిక ప్రాచీన శివాలయంలో



మున్సిపల్ కౌన్సిలర్ ఆలె నాగరాజు యూత్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి లోగో ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు చీకూరు వెంకటేశం, యూత్ అధ్యక్షులు అంతటి లింగస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి జిట్టా కృష్ణ యాదవ్, జనార్ధన్ యాదవ్, దేశగొని శ్రీనివాస్, గోద లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.





## చౌటుప్పల్లో బొల్లోజు శ్యామ్ కుమార్కు ఘన సన్మానం

**చౌటుప్పల్, డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య) :**
బొల్లోజు శ్యామ్ కుమార్ డిసెంబరు 4, 2024న థాయ్ లాండ్‌లోని ఐక్యరాజ్యసమితి సమావేశ కేంద్రంలో జరిగిన UNODC GMCP (గ్లోబల్ మెరిటైమ్ క్రైమ్ ప్రోగ్రామ్) – ఆసియాన్–జర్మనీ వర్క్‌షాప్ ఆన్ హ్యూమన్ రైట్స్ అట్ సీలో పాల్గొన్నారు. సముద్ర మానవ హక్కుల రక్షణపై ఆయన ప్రసంగం అంతర్జాతీయ వేదికపై విశేష గుర్తింపు పొందింది.
ఈ గౌరవాన్ని పురస్కరించుకుని, చౌటుప్పల్‌లోని విశ్వకర్మ మనుమాయ సంఘం డిసెంబరు 15, 2024న ఆయనకు ఘన సన్మానం నిర్వహించింది. ఈ కార్యక్రమం విశ్వకర్మ భవన్‌లో జరిగింది, దీనికి సంఘ సభ్యులు, నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.
సమావేశంలో శ్యామ్ కుమార్ గారిని పూలమాలలతో స్వాగతించి, ప్రత్యేక స్మృతిచిహ్నం అందజేశారు. సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, “శ్యామ్ కుమార్ గారి అంతర్జాతీయ గౌరవం మన సమాజానికి గర్వకారణం. వారి కృషి కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తుంది,” అని పేర్కొన్నారు.
శ్యామ్ కుమార్ గారు తన ప్రసంగంలో, “ఈ సన్మానం నా బాధ్యతను మరింత పెంచింది. సముద్ర హక్కుల రక్షణలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది. మీరందించిన ప్రోత్సాహం నాకు మరింత శక్తి అందిస్తోంది,” అని అన్నారు.



ఈ సన్మానం చౌటుప్పల్‌లో విశ్వకర్మ సమాజం కీర్తిని మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. ఈ సన్మాన కార్యక్రమంలో చౌటుప్పల్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు 19 మదనాచారి, ప్రధాన కార్యదర్శి పదిరోజులు



శశిభూషణాచారి కోశాధికారి పోలోజు సత్యనారాయణ చారి గౌరవాధ్యక్షులు మండల బిక్షమాచారి పోలోజు మారయ్య చారి, పోలోజు మల్లయ్య చారి శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాస చారి ప్రధాన కార్యదర్శి పంతంగి నగేష్ చారి కోశాధికారి దేవరకొండ నరసింహ చారి సభ్యులు శాన గొండ రాజు చారి, చారి, సంఘ నాయకులు బొల్లోజు విశ్వరూప చారి అనే మోజు మచ్చ గిరి చారి, పోలోజు నవీన్ చారి, దేవరకొండ నవీన్ చారి, రాచకొండ శ్రీనివాస చారి బొల్లోజు శ్రీకాంత్ చారి కాసోజు వెంకటాచారి దేవరకొండ రామచంద్రం దేవరకొండ బాలా చారి, పోలోజు వెంకటాచారి పోలోజు భిక్షమాచారి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న ఎరుకల చేతివృత్తులు



**నల్లగొండ టౌన్, డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం ఎన్నో కోట్లు ఖర్చు చేస్తున్న.. వాటి ఫలాలు అందని వారు ఇంకా ఎంతో మంది ఉన్నారు.. విద్య వైద్యం ఉపాధి అవకాశాలు దక్కక ఇంకా వారు పేదరికంలోనే మగ్గుతున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సంక్షేమం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది..నల్లగొండ జిల్లాలోని చర్లపల్లిలో ఎరుకలు బుట్టలల్లుతూ జీవిస్తున్నారు.. వారిని పలకరించగా.. నెల్లూరు జిల్లా వెంకటాచలం పట్టణం నుంచి నల్లగొండ జిల్లాకు ఆరు సంవత్సరాల క్రితం వలస వచ్చామని.. ఇందిరమ్మ తెలిపారు. ఎరుకల వాళ్లమని బుట్టలు అల్లుతూ జీవిస్తున్నామని తెలిపారు. పూజ కోసం ఉపయోగించే పూజ బుట్టలు, కోళ్ల గంపలు, తట్టాలు అల్లుతానని ఒక్క పూజ బుట్టను 50



రూపాయలు నుండి 100 రూపాయల వరకు అమ్ముతున్నామని, రోజుకు ఐదు బుట్టల వరకు అల్లుతామని తెలిపింది.ప్లాస్టిక్ రావడంతో మేము అల్లే బుట్టలకు గిరాకి తగ్గి పోయిందని, పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని తెలిపింది.
సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. అడవికి వెళ్లి ఈత పుల్లలు కోసుకొని తీసుకొస్తానని,, ఈత చెట్లు తగ్గిపోవడంతో ఈత పుల్లల కోసం ఇబ్బంది పడు తున్నామని తెలిపారు.
పూజ బుట్టలకు ఉపయోగించే ప్లాస్టిక్ వైరు బెంగళూరు నుంచి కొనుగోలు చేసి తీసుకొస్తామని తెలిపారు. ఎంతో కష్టపడి అల్లిన బుట్టలను అమ్మగా వచ్చే కొంచెం చాలీచాలని ఆదాయంతో బ్రతకడం కష్టంగా ఉందని ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

## అనాథ పిల్లలకు అండగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**చౌటుప్పల్ డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేయూత నందించారు. ఆదివారం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఇటీవల మరణించిన బర్ల బాల నర్సయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో బాలనరసయ్య గాయపడి మృతి చెందాడు 15 నెలల క్రితం బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది. తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులు కూతురు నికిషా, కొడుకు సాత్విక్ ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో అనదలైయ్యారు. వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయో భారంతో ఇబ్బందిపడుతుంది. ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఈ విషయం తెలుసుకున్న లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తక్షణసాయంగా బీర్ల ఫౌండేషన్ సౌజన్యం



తో 10,000/- రూపాయలు అందజేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఆ పిల్లలను ప్రభుత్వ పాటశాలల్లో చదివించడానికి మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అధికారుల తో మాట్లాడి హామీ ఇచ్చారు.









## 100 కోట్లతో జగిత్యాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాము

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్
### నిధులు మంజూరుకు సీఎం హామీ ఇచ్చారు
### అభివృద్ధి అనేది నిరంతరం ప్రక్రియ

**జగిత్యాల, డిసెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
జగిత్యాల అభివృద్ధికి 100 కోట్లతో ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపించామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బాబు అన్నారు జగిత్యాల అభివృద్ధికి 100 కోట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు ఆదివారం జగిత్యాల పట్టణ 2వ వార్డులో 15 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ.. కోటికి పైగా నిదులు 2 వ వార్డు కి కేటాయించి అభివృద్ధి చేయటం జరిగిందన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉండి TUFIDC, మున్సిపల్ నిదులు 10 కోట్ల వరకు బకాయి బిల్లులు మంజూరు చేసామన్నారు. 20 కోట్ల పనులకు పనులు ప్రారంభం కానున్నాయని డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ రాని పరిస్థితి. డబల్ బెడ్ రూం ఇండ్ల



శంకుస్తాపన తర్వాత 2.5 సంవత్సరాల తర్వాత మళ్ళీ పనులు ప్రారంభించి పూర్తి చేశాం.త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కోసం 34 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది. 2వ వార్డు లో 82 మందికి డబల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయటం జరిగింది. అసత్య మాటలు నమ్మి మోసపోవద్దు.
నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టే వారు సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేపట్టాలి. భవిష్యత్ కి ఆదర్శంగా నిలవాలి అని కోరారు.
ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్ బద్దం లత జగన్, సీనియర్ నాయకులు పురుషోత్తం రావు ,దయాల శంకర్,బాలే శంకర్,రాజు కుమార్,గిరి, ప్రబాత్,శరత్ రావు,కౌన్సిలర్ లు చుక్క నవీన్,పంబాల రాం కుమార్, AE శరన్, కౌన్సిలర్ లు,యూత్ నాయకులు,మహిళలు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# దేశ భవిష్యత్తు కోసం..
# పోరాడేది కమ్యూనిస్టులే..!




## ఆదాని, అంబానీలకు,కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ విధానాలపై పోరాడుదాం : బీవీ రాఘవులు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు

**చౌటుప్పల్, డిసెంబర్ 15 (వార్తావేదిక సూర్య):** దేశ భవిష్యత్తు కోసం నాటి నుంచి నేటి వరకు పోరాడేది కమ్యూనిస్టులేనని అందులో సిపిఎం అగ్రభాగాన ఉంటుందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని అంబానీ కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెట్టే విధానాలకు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలకు ప్రజల సిద్ధం కావాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రజలకు పిలుపునిచ్చారు ఆదివారం చౌటుప్పల్లో సిపిఎం జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ప్రారంభ సూచికగా నిర్వహించిన భారీ బహిరంగ సభకు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో నాటి స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు దేశంలో నరేంద్ర మోడీ అధికారులకు వచ్చిన తర్వాత దేశంలో నాటినుండి నేటి వరకు నేలకొల్పిన అనేక అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మకానికి పెడుతున్నాడన్నారు దేశంలో కుల మత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల్లో వైశ్యామ్యాలను సృష్టిస్తున్నారన్నారు దేశంలో ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రాంతీయ,మత ఉద్యమాలను ముందుకు తెస్తున్నారని ప్రజల మధ్యన విభజనను సృష్టిస్తున్నారని విమర్శించారు బిజెపి విధానాలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉంటుందో సమాధానం చెప్పాలన్నారు లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అసెంబ్లీలో బిజెపి విధానాలపై చర్చించి ఈ విధానాలను మేము వ్యతిరేకిస్తున్నాము అంటూ తీర్మానాలు ఎందుకు చేయలేకపోతుందని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు

బిజెపి విధానాలపై కాంగ్రెస్ మౌనంగా ఉన్న సిపిఎం చూస్తూ ఊరుకోదని మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు మాట్లాడుతూ ఈ జిల్లాలోని అనేక పరిశ్రమలు ఒకవైపు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని మరొకవైపు మూసి జల కాలుష్యం ప్రజలను పట్టిపీడిస్తున్న పాలకులు ఇప్పటివరకు కాలుష్యాన్ని నివారించేందుకు ప్రణాళిక బద్ధమైన కృషి చేయలేదన్నారు కాలుష్య నివారణకు జిల్లాలో ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం తప్ప ప్రజా సమస్యలపై చర్చిందేమి లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలను పక్కకు పెట్టి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలని వెంటనే మంజూరు చేయాలని నిరుద్యోగులైన నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు కల్పనకు కృషి చేయాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పంటల బీమా పథకాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు

అదేవిధంగా ఈ జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహించిందని భవిష్యత్ కాలంలో మరిన్ని పోరాటాలను నిర్వహించేందుకు సిపిఎం మహాసభల్లో ప్రణాళికలు రూపొందిస్తామని ప్రజలు సిపిఎం పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు

ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు,మంగ నరసింహ,కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి,మేక అశోక్ రెడ్డి,దాసరి పాండు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మోత్కూర్ నరహరి, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా,బండారు నరసింహ,మండల పట్టణ కార్యదర్శులు, గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, జల్లల పెంటయ్య, మద్దెల రాజయ్య, బొడ్డుపల్లి వెంకటేశం,దోడ యాదిరెడ్డి, శ్రీనివాస చారి,మాయ కృష్ణ,దయ్యాల నరసింహ, బోలగాని జయరాములు,చౌటుప్పల్ మండల,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




























# 'ముస్తాక్ అలీ' విజేత ముంబై

బెంగళూరు: రెండేళ్ల తర్వాత ముంబై జట్టు మరోసారి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజేతగా నిలిచింది. ఆదివారం ఇక్కడ జరిగిన ఫైనల్లో ఆ జట్టు 5 వికెట్లతో మధ్యప్రదేశ్‌పై గెలుపొందింది. టాస్ కోల్పోయి మొదట బ్యాటింగ్ చేసిన ఎంపీ 20 ఓవర్లలో 174/8 స్కోరు సాధించింది. కెప్టెన్ రజత్ పటీదార్ (81 నాటౌట్) అదరగొట్టాడు. అనంతరం ముంబై 17.5 ఓవర్లలో 180/5 స్కోరు చేసి విజయం అందుకుంది. సూర్యకుమార్ (48), రహానె (37), సూర్యాంశ్ (36 నాటౌట్) మెరిశారు. ముంబై ఈ టైటిల్ గెలవడం ఇది రెండోసారి.

# బుమ్రాపై వివాదాస్పద వ్యాఖ్యలు



భారత స్టార్ పేసర్ బుమ్రాపై ఆసీస్ మహిళా కామెంటేటర్ ఇసా గుహ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. రెండో రోజు ఆట ఆరంభంలోనే తను రెండు వికెట్లు తీయడంతో సహచర ఫాక్స్ క్రికెట్ కామెంటేటర్ బ్రెట్ లీ కొనియాడాడు. దీనికి ఇసా బదులిస్తూ.. 'అవును. బుమ్రాను ఎంవీపీగా పిలవొచ్చు. అత్యంత విలువైన ప్రైమేట్ బుమ్రా' అని పేర్కొంది. తన ఉద్దేశం ఏమిటో కానీ తోకలేని కోతిని ప్రైమేట్ అని పిలుస్తుంటారు.

# చెమటోడ్చిన భారత బౌలర్లు

హెడ్, స్మిత్ సెంచరీలు శతక మోతెక్కించారు..
ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 405/7
బుమ్రాకు ఐదు వికెట్లు
భారత్‌తో మూడో టెస్టు



బ్రిస్బేన్: ట్రావిస్ హెడ్ (160 బంతుల్లో 18 ఫోర్లతో 152) భారత జట్టుపై తన 'ప్రేమ'ను మరోసారి చాటుకున్నాడు. గాబాలో తన చివరి మూడు టెస్టుల్లోనూ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగిన హెడ్ ఈసారి తన ప్రియమైన ప్రత్యర్థిపై కసితీరా బాదేస్తూ అదే మైదానంలో భారీ శతకం అందుకున్నాడు. ఈ సిరీసలో అతడికిది వరుసగా రెండో సెంచరీ. అతడికి జతగా స్టీవ్ స్మిత్ (101) కూడా ఎట్టకేలకు ఫామ్‌ను అందుకుంటూ మూడంకెల స్కోరుతో ఆకట్టుకున్నాడు. ఇది స్మిత్‌కు 25 ఇన్నింగ్స్‌ల తర్వాత వచ్చిన సెంచరీ కావడం విశేషం. వీరిద్దరి ఆటతీరుతో మూడో టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 405/7 స్కోరుతో పటిష్ట స్థితిలో నిలిచింది. భారత బౌలర్లలో ఎప్పటిలాగే పేసర్ బుమ్రా (5/72) మాత్రమే ఆసీసను కాస్తయినా కట్టడి చేయగలిగాడు. శనివారం తొలి రోజు వర్షం కారణంగా 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యం కాగా.. రెండో రోజు ఆసీస్ వన్డే తరహాలో చెలరేగి పరుగులు రాబట్టింది. నేటి తొలి సెషన్‌లో మిగతా మూడు వికెట్లు వేగంగా తీసి బ్యాటింగ్‌లో చెలరేగితేనే భారత్ పోటీలోకి రాగలుగుతుంది.

**తొలి సెషన్ మనదే..:** రెండో రోజు అర్ధగంట ముందే తొలి సెషన్ ఆరంభం కాగా.. పిచ్ బౌలింగ్‌కు సహకరించింది. 28/0 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీసను బుమ్రా వరుస ఓవర్లలో దెబ్బతీశాడు. ఓపెనర్లు ఖవాజా (21), మెక్‌స్వీనే (9)ల వికెట్లను పడగొట్టడంతో 38/2 స్కోరుతో నిలిచింది. కాసేపటికి లబుషేన్ (12)ను నితీశ్ అవుట్ చేయడంతో ఆసీస్ ఒత్తిడిలో పడింది. ఈ సెషన్‌లో ఆసీస్ 76 పరుగులు సాధించింది.

**హెడ్, స్మిత్ హవా:**

రెండో సెషన్‌లో హెడ్, స్మిత్‌ల ధాటికి భారత బౌలర్లు చెమటోడ్చాల్సివచ్చింది. హెడ్‌ను ఎలా కట్టడి చేయాలో తెలీక బౌలర్లు చేష్టలుడిగిపోయారు. మరోవైపు ఫీల్డింగ్ సెటప్ కూడా సరిగా లేకపోవడం రోహిత్ కెప్టెన్సీపై విమర్శలకు తావిచ్చింది. ఫీల్డర్లను డీప్ పాయింట్, డీప్ స్క్వేర్ లెగ్‌లో మోహరించడంతో హెడ్ ఇబ్బంది లేకుండా సింగిల్స్, డబుల్స్‌తో వేగంగా రన్స్ రాబట్టాడు. ఈ జోడీ వికెట్ కోల్పోకుండా సెషన్‌ను ముగించింది.

**బుమ్రా కట్టడి చేసినా..:** ఆఖరి సెషన్‌లో బుమ్రా కొత్త బంతితో మరో మూడు వికెట్లు తీశాడు. కానీ అటు ఆసీస్ బ్యాటర్లు సైతం వేగంగా పరుగులు సాధించారు. స్మిత్, హెడ్ పోటాపోటీ బౌండరీలతో చెలరేగారు. అయితే హెడ్ 112 పరుగుల దగ్గర ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో రోహిత్ వదిలేశాడు. 80 ఓవర్లు పూర్తయ్యాక రెండో కొత్త బంతి అందుబాటులోకి రాగా అటు స్మిత్ కెరీర్‌లో 33వ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ బుమ్రా అతడిని అవుట్ చేయడంతో దాదాపు 50 ఓవర్ల తర్వాత లభించిన వికెట్‌తో భారత్ ఊపిరి పీల్చుకుంది. అటు నాలుగో వికెట్‌కు 241 పరుగుల భారీ భాగస్వామ్యం కూడా ముగిసింది. స్వల్ప వ్యవధిలోనే బుమ్రా ఒకే ఓవర్‌లో మార్ష్ (5), హెడ్‌ను కూడా అవుట్ చేయడంతో ఆసీస్ తడబడినట్టు కనిపించింది. కానీ క్యారీ నిలకడగా ఆడుతూ రెండో రోజు ఆలౌట్ కాకుండా అడ్డుకున్నాడు. అలాగే కమిన్స్ (20)తో కలిసి ఐదో వికెట్‌కు 58రన్స్ జోడించడంతో స్కోరు 400 దాటింది.



# కోటీశ్వరుడిగా ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేశ్

చదరంగంలో ప్రపంచవిజేతగా నిలిచిన గుకేశ్ కోటీశ్వరుడిగా కూడా మారాడు. చైనాకు చెందిన డింగ్ లిరెన్‌పై గెలిచి రూ.11.45 కోట్ల ప్రైజ్ మనీ సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా అతడు తనకు మల్టీ మిలియనీర్ ట్యాగ్ దక్కడంపై స్పందించాడు. అయితే, డబ్బు కోసం తానెప్పుడూ చెస్ ఆడలేదని అన్నాడు. చెస్ ఆడితే కలిగే అమితమైన ఆనందం కోసమే ఈ క్రీడలో పాల్గొంటానని చెప్పుకొచ్చాడు

నా చెస్ కెరీర్ కోసం కుటుంబం ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. నా తల్లిదండ్రులు అనేక త్యాగాలు చేశారు. ఎన్నో ఆర్థిక కష్టాలను భరించారు. ఈరోజు మా పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఇక భవిష్యత్తు గురించి నా తల్లిదండ్రులకు ఎటువంటి బెంగ లేకపోవడం నాకు ఏంతో సంతోషాన్ని ఇస్తోంది" అని వివరించాడు. గుకేశ్ తండ్రి ఈఎన్‌టీ సర్జన్ అయినప్పటికీ కుమారుడి పురోగతి కోసం తన కెరీర్‌ను త్యాగం చేయాల్సి వచ్చింది. ఇక మైక్రోబయాలజిస్టు అయిన గుకేశ్ తల్లి పద్మకుమారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు.

చెస్ అంటే తనకు అమితమైన ఇష్టమైని గుకేశ్ తెలిపాడు. "ప్రపంచఛాంపియన్‌గా మారినా మనసులో మాత్రం ఇప్పటికీ చిన్నవాడినే. చిన్నతనంలో బహుమతిగా లభించిన తొలి చెస్ బోర్డు నాకు అంతులేని ఆనందాన్ని ఇచ్చింది. నాకు అన్నీ తల్లిదండ్రులే. చెస్ ఛాంపియన్‌గా ఉండటం ఎంత గొప్పదో ఓ మంచి మనిషిగా ఉండటం అంతకంటే మిన్న" అని తెలిపాడు.

చెస్ అంటే అత్యంత అందమైన ప్రయాణమని యువ కెరటం అభివర్ణించాడు. "చెస్ ఆడిన ప్రతిసారీ ఏదో కొత్త విషయం నేర్చుకుంటాను. ఈ ప్రయాణమే నేను అచ్చెరువొందేలా చేస్తుంది. ఆటలో ఓడిపోతే బాధగా అనిపిస్తుంది. గెలిస్తే మనసంతా ఆనందంతో నిండిపోతుంది. గమ్యంతో పాటు ప్రయాణం కూడా ముఖ్యమే" అని చెప్పుకొచ్చాడు. డింగ్ లిరెన్‌తో క్రీడ అత్యద్భుతమైనది కాకపోయినప్పటికీ తనలో ఓటమి భయం కంటే గెలవాలన్న కాంక్షే బలంగా ఉందని వ్యాఖ్యానించాడు. రెండో గేమ్‌లో ప్రత్యర్థి ఆటను డ్రాగా ముగించడంపై కూడా కొంత ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. అతడు అతి జాగ్రత్తగా ఆడాడని అన్నాడు. "అతడు కాస్త దూకుడుగా ఆడి ఉండాల్సింది" అని అన్నాడు.



## డిసెంబర్ 20న ఉన్ని ముకుందన్ మార్కో

మార్కో చిత్రం బుక్ మై షోలో 100కె మైలురాయిని సాధించింది పాన్-ఇండియన్ స్టార్ ఉన్ని ముకుందన్ తన రాబోయే బహుభాషా చిత్రం 'మార్కో'లో భారతదేశపు అత్యంత క్రూరమైన విలన్‌గా రూపాంతరం చెందాడు, దీనిని యువ నిర్మాత షరీఫ్ ముహమ్మద్ క్యూబ్స్ ఇంటర్నేషనల్ నిర్మించింది. ఉన్ని ముకుందన్ యొక్క రాబోయే యాక్షన్ థ్రిల్లర్ మార్కో ఐఎండిబి లో అత్యధికంగా ఎదురుచూస్తున్న కొత్త భారతీయ చిత్రాల జాబితాలో అగ్రస్థానంలో ఉండటంతో భారతీయ చలనచిత్ర పరిశ్రమ ఉత్సాహంగా ఉంది. బుక్ మై షో లో మార్కో 100కె రేటింగ్ మైలురాయిని అధిగమించాడు, ఇది సినిమా యొక్క అపారమైన ప్రజాదరణకు మరియు పెద్ద స్క్రీన్‌పై మాయాజాలాన్ని చూసేందుకు ప్రేక్షకుల ఆసక్తికి నిదర్శనం.

మార్కో ఐదు భాషల్లో విడుదల కానుంది, ఇది పాన్-ఇండియన్ చలనచిత్రంగా విస్తృత ప్రేక్షకులకు అందించబడుతుంది. ఈ చిత్రం యొక్క బహుభాషా విడుదల భారతీయ సినిమా యొక్క విస్తారమైన మార్కెట్‌లోకి ప్రవేశించడానికి ఒక వ్యూహాత్మక ఎత్తుగడ, మరియు దేశవ్యాప్తంగా చలనచిత్ర ఔత్సాహికుల నుండి దీనికి అధిక స్పందన లభిస్తుందని భావిస్తున్నారు. మార్కో చిత్రాన్ని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఉన్ని ముకుందన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై షరీఫ్ మహ్మద్ నిర్మిస్తున్నారు.

## ఎన్టీఆర్ 'వార్2' అప్‌డేట్



దేవర సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2' సినిమాలో నటిస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఎన్టీఆర్ వార్ 2 సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. దేవర సినిమా విడుదల కాక ముందే వార్ 2 షూటింగ్ ప్రారంభం అయ్యింది. భారీ యాక్షన్ సన్నివేశాలు ఉన్న కారణంగా వార్ 2 సినిమాకు ఎక్కువ సమయం పడుతుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా వార్ 2 సినిమా కోసం ఎన్టీఆర్ ముంబైలోనే ఉన్నారు అంటూ ఆయన సన్నిహితుల ద్వారా సమాచారం అందుతోంది. నిన్న మొన్నటి వరకు భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిపిన యూనిట్ సభ్యులు వచ్చే వారం నుంచి ముంబైలోనే వేసిన ప్రత్యేక సెట్‌లో హీరో హృతిక్ రోషన్‌పై సోలో సాంగ్ చిత్రీకరించబోతున్నారు. ఆ పాట చిత్రీకరణ తర్వాత ఎన్టీఆర్‌పై కీలక యాక్షన్ సన్నివేశాల షూటింగ్ జరిపే అవకాశాలు ఉన్నాయని, తిరిగి ఎన్టీఆర్ మరో రెండు వారాల పాటు వార్ 2 సినిమా కోసం ముంబైలో షూటింగ్‌లో పాల్గొంటాడు అంటూ బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. వార్ 2 సినిమాను బాక్సాఫీస్ వద్ద భారీ ఎత్తున విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే వార్ 2 సినిమాను 2025 ఆగస్టులో విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఇప్పటికే ఆలస్యం అయిన వార్ 2ను ఎట్టిపరిస్థితుల్లో వాయిదా వేయకుండా అనుకున్న తేదీకి విడుదల చేయాలని అయాన్ ముఖర్జీ భావిస్తున్నాడు. భారీ ఎత్తున సినిమాను యశ్ రాజ్ ఫిల్మ్స్ వారు నిర్మిస్తున్నారు. బ్రహ్మాస్త్ర వంటి భారీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అయాన్ ముఖర్జీ మరోసారి వార్ 2 తో భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అంటూ బాలీవుడ్ వర్గాల వారు ప్రేక్షకులు నమ్మకంగా ఉన్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ యాక్షన్ సినిమాగా ఈ సినిమా నిలుస్తుందని అంటున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డం దక్కించుకున్న ఎన్టీఆర్ దేవర సినిమాతో మరోసారి తన సత్తా చాటాడు. ఇప్పుడు వార్ 2 తో మరోసారి భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అంటూ ఫ్యాన్స్ ధీమాతో ఉన్నారు. హృతిక్ రోషన్ హీరోగా వార్ 2లో నటిస్తూ ఉండగా, ఎన్టీఆర్ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న వార్ 2 సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.



## ఏప్రిల్ 18న వరల్డ్ వైడ్ 'ఘాటి'

క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్ లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్ లో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇది పాన్-ఇండియా సంచలనం బాహుబలి తర్వాత, అనుష్క నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో పాన్-ఇండియా మూవీ. యువి క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు.

వేదం బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత అనుష్క,క్రిష్‌ల కలయికలో వస్తున్న రెండవ చిత్రం ఘాటి, ఇది యువి క్రియేషన్స్‌తో కలిసి అనుష్క నాల్గవ సినిమా. గ్లింప్స్ తో క్యురియాసిటీని క్రియేట్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు విడుదల తేదీని అనౌన్స్ చేశారు- ఏప్రిల్ 18న ఈ చిత్రం వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. సమ్మర్ రిలీజ్ కి పర్ఫెక్ట్ టైం. ఈ అనౌన్స్మెంట్ క్రిష్, అనుష్క, ఫిల్మ్ మేకర్స్ తో కూడిన ఫన్ వీడియో ద్వారా వచ్చింది. పాన్-ఇండియా మూవీ కోసం సమ్మర్ రిలీజ్ సరైన సీజన్. విడుదల తేదీ పోస్టర్‌లో అనుష్క చీర కట్టుకుని టెర్రిఫిక్ లుక్‌లో కనిపించింది. చేతిలో తుపాకీతో కొండపై నిలబడి, ఆమె శరీరం అంతటా చెల్లాచెదురుగా ఉన్న రక్తపు గుర్తులతో, ఇంటెన్స్ లుక్ ని ప్రజెంట్ చేస్తోంది.



## ట్రెండీ ఐకన్ రకుల్

రకుల్ ప్రీత్ సింగ్ నేటి తరం ఫ్యాషనిస్టాల్లో ట్రెండీ ఐకన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఓవైపు నటవారసురాళ్లు గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలోకి దూసుకొస్తుంటే, తనదైన ప్రత్యేకతను నిలుపుకుని పోటీబరిలో దూసుకుపోయేందుకు ప్రయత్నిస్తోంది. రకుల్ స్పీడ్ ఎందుకనో తగ్గిపోయింది. తెలుగులో ఆఫర్లు లేవు. తమిళంలోను నటించడం లేదు. భారతీయుడు 2 ఫ్లాపయ్యాక సౌత్ లో పెద్దగా సంతకాలు చేసిందేమీ లేదు. తదుపరి ఇండియన్ 3లో అలాగే, దేదే ప్యార్ దే 2లోను నటించనుందని కథనాలొస్తున్నాయి. ఈ సినిమాలు మినహా సౌత్ లో అగ్ర హీరోల నుంచి ఆఫర్లు ఏవీ లేవ్. అటు బాలీవుడ్ లోను అజయ్ దేవగన్ తో సినిమా మినహా ఇంకేదీ సంతకం చేసినట్టు ఆధారాల్లేవ్. ఓవరాల్ గా రకుల్ ప్రస్తుతం కెరీర్ పరంగా ఖాళీ అయిపోయిందని కూడా విశ్లేషిస్తున్నారు. మరోవైపు రకుల్ ప్రీత్ ఇన్ స్టా వేదికగా వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానులను యంగేజ్ చేస్తోంది. తాజాగా రకుల్ ధరించిన డఫెల్ బ్లేజర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది చూసేందుకు ఎంతో లూజ్ గా ఉన్న బ్లేజర్. ఇందులో రకుల్ తన అందాలను ఆరబోసిన తీరు అందరినీ ఆకట్టు కుంటోంది. అంతేకాదు.. రకుల్ మెడలో పెండెంట్ అందరి దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ఎంపిక చేసుకున్న బ్లేజర్ కి తగ్గట్టే మెడలో సిల్వర్ జువెలరీ మ్యాచ్ అయింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. అయితే మెడలో పెండెంట్ చూశాక.. శిలువ వేసిన మెలీనా! అంటూ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. మెలీనా బెల్లూసీలా ఎంతో గ్లామరస్ గా కనిపిస్తోందని కూడా కొందరు పొగిడేస్తున్నారు. మరోవైపు రచయిత్రి, దర్శకురాలు మేఘనా గుల్జార్ పుట్టినరోజు సందర్భంగా రకుల్ ప్రీత్ ప్రత్యేకంగా విషెస్ తెలియజేసింది. -సంతోషకరమైన సంవత్సరం- అంటూ గుల్జార్‌కి శుభాకాంక్షలు తెలపడానికి కారణం తదుపరి పాపులర్ మహిళా డైరెక్టర్‌తో రకుల్ పని చేసేందుకు ప్రయత్నించడమేనని అభిమానులు ఊహిస్తున్నారు.

## డైరెక్టర్సే నాకు గురువులు : అజయ్ అరసాడ

'మా ఇంట్లో అత్త, అక్కలు వీణ వాయిస్తూ ఉండేవారు. అది చిన్నప్పటి నుంచి గమనించేవాడిని. అలా ఆసక్తి పెరుగుతూ వచ్చింది. అలా నిశితంగా గమనించటంతోనే సంగీతాన్ని నేర్చుకుంటూ వచ్చాను' అన్నారు మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ. ఆయన సంగీతాన్ని అందించిన పీరియాడిక్ వెబ్ సిరీస్ వికటకవి నవంబర్ 28 నుంచి జీ5లో స్ట్రీమింగ్ అవుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడతో స్పెషల్ చిట్ చాట్...



### నేపథ్యం..?

వైజాగ్‌లో పుట్టి పెరిగాను. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుకున్నాను. టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా 2011 నుంచి 2018వరకు జాబ్ చేశాను. ఉద్యోగం మానేసిన సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాను. ఈ క్రమంలో నాకు మా ఫ్యామిలీ నుంచి చాలా మంచి సపోర్ట్ వచ్చింది.

### మ్యూజిక్ అంటే ఆసక్తి ఎందుకు?

మా ఇంట్లో అత్తలు, అక్క వీణ వాయిస్తూ ఉండేవారు. అది చిన్నప్పటి నుంచి గమనించేవాడిని. అలా ఆసక్తి పెరుగుతూ వచ్చింది. అలా నిశితంగా గమనించటంతోనే సంగీతాన్ని నేర్చుకుంటూ వచ్చాను. ముందు గిటార్ నేర్చుకోవాలనుకున్నాను. అందుకని శరత్ మాస్టర్ దగ్గర రెండున్నర నెలల పాటు బేసిక్స్ నేర్చుకున్నాను. తర్వాత నాకు నేనుగా సొంతంగా ప్లే చేస్తూ నేర్చుకోవటం స్టార్ట్ చేశాను. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ జాయిన్ అయిన తర్వాత కాస్త ఎక్కువ సమయం దొరికినట్లయ్యింది. కొన్ని సందర్భాల్లో అయితే కాలేజీలకు బంకులు కొట్టేసేవాడిని. అక్కడ మ్యూజిక్ బ్యాండ్స్‌తో కలిసి తిరగటం వల్ల మ్యూజిక్‌పై కాస్త పట్టు పెరిగింది.

### సినీ రంగంలోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు?

2011 నుంచి 2018 వరకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూనే షార్ట్ ఫిల్మ్స్‌కు వర్క్ చేసేవాడిని. ఇలా చేయటం వల్ల నాకు మంచి ప్రాక్టీస్ దొరికినట్లయ్యింది. ఈ క్రమంలో ప్రదీప్ అద్వైత్ నన్ను జగన్నాటకం డైరెక్టర్ ప్రదీప్‌కు పరిచయం చేశారు. నేను అంతకు ముందు చేసిన ఓ ముప్పై సెకన్ల మ్యూజిక్ బిట్ విని నాకు జగన్నాటకం మూవీలో చాన్స్ ఇచ్చారు. అలా సినీ ఇండస్ట్రీలోకి నా తొలి అడుగు పడింది. తర్వాత ఇండిపెండెంట్‌గా వర్క్ చేసుకుంటూ వస్తుండేవాడిని. ఆ సమయంలో నా చిన్ననాటి స్నేహితుడు.. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ పాకాల నన్ను గూఢచారి సినిమాలో కీ బోర్డ్ ప్రోగ్రామింగ్ కోసం వర్క్ చేయమని అడగటంతో వర్క్ చేశాను. ఆ తర్వాత క్షీర సాగర మథనం, నేడే విడుదల, మిస్సింగ్, శ్రీరంగనీతులు సినిమాలకు వర్క్ చేశాను. సినిమాలతో వెబ్ సిరీస్‌లైణ సేవ్ ది టైగర్స్ సీజన్1, సీజన్2లకు సంగీతాన్ని అందించాను. రీసెంట్‌గా వికటకవి సిరీస్‌కు వర్క్ చేశాను.

### ఆయ్ సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?

నేను సంగీతాన్నందించిన మిస్సింగ్ మూవీలో ఓ బీజీఎం బిట్ విన్న నిర్మాత బన్నీవాస్‌గారికి అది బాగా నచ్చింది. ఆయన ఆ సినిమాకు సంబంధించి ఓ ఈవెంట్‌కు వచ్చినప్పుడు ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. తప్పకుండా కలిసి పని చేద్దామని ఆ సందర్భంలో బన్నీవాస్‌గారు చెప్పారు. అన్నట్లుగానే ఆయ్ సినిమాకు వర్క్ చేసే అవకాశాన్ని కల్పించారు. అయితే ముందగా అమ్మలాలో రామ్ భజన సాంగ్‌తో పాటు ఓ ఐటెమ్ సాంగ్‌కు సంగీతాన్ని ఇవ్వమని బన్నీవాస్‌గారు చెప్పారు. నేను కూడా ఆ రెండు పాటలు కంపోజ్ చేసిచ్చాను. వారికి అవి బాగా నచ్చేశాయి. దాంతో మిగిలిన పాటలతో పాటు బీజీఎం వర్క్ కూడా చేయమని అన్నారు. అలా ఆయ్ సినిమాకు వర్క్ చేశాను. ఆయ్ వంటి కామెడీ మూవీకి బీజీఎం చేయటం మామూలు విషయం కాదు. అయితే సినిమా హిట్ అయినప్పుడు పడ్డ కష్టమంతా మరచిపోయాను.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**